సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

సోమవారం, మే 06, 2024

డిజిటల్



# రేవంత్ సర్కార్‌కు తోక, తొండం తెల్వది

2 లో..

**బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్**

- జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్ షో
- కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగిన మాజీ ముఖ్యమంత్రి
- ఆరు గ్యారంటీలపై నిలదీసిన కేసీఆర్

## రేవంత్.. నువ్వు కట్టుకుంటావా చీర? రాహుల్‌గాంధీకి కట్టిస్తావా?

### కేటీఆర్ సంచలన ట్వీట్

తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) : టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కనబడాలంటే.. చీర కట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కు' అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు దీటుగా కౌంటర్ ఇచ్చారు. నిర్మల్ కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణలో ఆడబిడ్డలకు నెలకు రూ.2500 ఇస్తున్నామని చెప్పడాన్ని ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. అందులో రాహుల్ గాంధీ ప్రసంగం వీడియో క్లిప్ ను కూడా జత చేశారు. "రేవంత్ రెడ్డి.. నువ్వు కట్టుకుంటావా చీర లేదా రాహుల్ గాంధీకి కట్టిస్తావా? ఎక్కడ ఇస్తున్నారు నెలకు రూ.2,500 చూపిస్తావా? మరీ ఇన్ని పచ్చి అబద్ధాలా? తెలంగాణలో ఉన్న కోటీ 67 లక్షల మంది 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలు అడుగుతున్నారు. వంద రోజుల్లో అన్నీ చేస్తానని మాట తప్పినందుకు కాంగ్రెస్‌ను బొంద పెట్టేది తెలంగాణ ఆడబిడ్డలే. డైలాగులేమో ఇందిరమ్మ రాజ్యం అని.. చేసేదేమో సోనియమ్మ జపం, కానీ మహిళా సంక్షేమంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా వైఫల్యం చెందింది. కేసీఆర్ కిట్ ఆగింది. న్యూట్రిషన్ కిట్ బంద్ అయింది. కల్యాణలక్ష్మి నిలిచింది. ఫ్రీ బస్సు కూడా ఓ బిల్డప్, అందులో సీట్లు దొరకవు, ముష్టి యుద్ధాలు చేసే దుస్థితి. అన్నింటినీ అటకెక్కించిన కాంగ్రెస్‌కు మహిళల ఓట్లడిగే హక్కు లేదు. చిల్లర మాటలు ఉద్దెర పనులు తప్ప నువ్వు, నీ అసమర్థ ప్రభుత్వం చేసిందేమీ లేదంటూ అందరికీ తెలిసిపోయింది' అని ట్వీట్ లో కేటీఆర్ పేర్కొన్నారు.





## కాంగ్రెస్‌తోనే ఓబీసీలకు న్యాయం

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నాశివారెడ్డి**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** ఓబీసీ చైర్మెన్ జి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో మేడ్చల్‌లోని శ్రీనివాస కల్యాణ మండపం లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ ఓబీసీ ఐక్యతా సమ్మేళనం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్న శివ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్కాజ్గిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే ఓబీసీలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు.



## బీజేపీ నాయకుల ప్రచారం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** నిజామాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించాలని కోరుతూ కోరుట్ల పట్టణంలోని 25,వ వార్డు బూత్ నంబర్ 168 లో ఆదివారం బిజెవైయం కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కలాల సాయిచంద్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి చంద్ మాట్లడుతూ నిజామాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కోరుట్ల కన్వీనర్ వద్దేపెల్లి శ్రీనివాస్, పిసరి నర్సయ్య, తిరుమల వాసు, తునికిబాస్కర్, వడ్లకొండ శ్రీనివాస్, పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడి నియామకం

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్ ఆదేశాల మేరకు నియోజక వర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్ చేతుల మీదుగా ఆదివారం గోపాలరావు పల్లె గ్రామ శాఖ యూత్ అధ్యక్షునీ గా రంగు మానికుమార్ గౌడ్ ని నియమించడం జరిగింది. నియామక పత్రమును మండల యూత్ అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోనీ), జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్య శివ ప్రసాద్, చిన్నలింగాపూర్ ఎంపీటీసీ బైరవేని రాము, గోపాల్ రావు పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు సునీల్ రెడ్డి, పెద్దురి తిరుపతి, కూతురు రాజు, జెలెందర్ రెడ్డి, బైరి రమేష్, మిరాల శ్రీనివాస్ యాదవ్, బొద్దుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌కు తోక, తొండం తెల్వది

## బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

**తెలంగాణ ప్రభ, (జగిత్యాల) :** రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారుపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ధ్వజమెత్తారు. జగిత్యాల జిల్లాకేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ రోజు పార్లమెంట్ ఎన్నికలు జరుతున్నయ్. మూడు పార్టీలు రంగంలో ఉన్నాయి. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్. నేను మీ అందరినీ ఒకటే కోరుతున్నా. జగిత్యాల జిల్లా ఎన్నో ఏళ్ల నుంచి కలగని.. మనం జిల్లా తెచ్చుకున్నాం. జగిత్యాలలో మెడికల్ కాలేజీ వస్తదని ఏనాడూ ఊహించలేదు. కానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాను తీసేస్తా అంటున్నది. జగిత్యాల ఉండాల్నా.. పోవాల్నా? మరి ఈ ప్రభుత్వం తీసేస్తా అంటున్నది' అని ప్రశ్నించగా.. జగిత్యాల జిల్లా ఉండాల్సిందేనని జనం నినదించారు.



### ఎంపీగా బాజిరెడ్డిని గెలిపించాలి..

'జగిత్యాల జిల్లా ఉండాలంటే నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్దన్ గెలవాలి. పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్ గెలవాలి. కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ గెలవాలి. ఇప్పుడున్న ప్రభుత్వానికి నా తోక తెల్వది.. తొండం తెల్వది. ఏ పని సక్కగా చేయస్తలేదు. మీ అందరికీ తెలుసు. ఉద్యమ సమయంలో ఈ ప్రాంతమంతా తిరిగాను. జగిత్యాలకు చాలాసార్లు వచ్చాను. వరద కాలువ బాధ చూసి.. వరద కాలువను మన హయాంలో రిజర్వాయర్‌గా చేసుకున్నాం. అందులో మత్స్యకారులు, రైతులు బతికారు. చెరువులను నింపేందుకు అవసరమైన ఓటీలను పెట్టి.. అప్పుడున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, చొప్పదండి, బాల్కొండ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో వరద కాలువ వెంట ఎన్నికావాలంటే అన్ని తూములు పెట్టి చెరువులను నింపుకున్నాం. ఆ చెరువుల కింద వ్యవసాయం చేసి రైతులు బ్రహ్మాండంగా బతికారు. ఇవాళ వరద కాలువను ఎందుకు ఎండబెట్టారని అడుగుతున్నా? పంటలు ఎండబెట్టారు. దానికి ఎవరు బాధ్యతలు ఆలోచన చేయాలి' అని సూచించారు.

### ఐదునెలల్లోనే ఆగం చేస్తున్నరు..

'ఐదునెలల్లోనే ఆగమాగం చేస్తున్నరు. బీడీ కార్మికుల గురించి పట్టింపు లేదు. చేనేత కార్మికుల గురించి పట్టింపులేదు. గీత కార్మికులకు పట్టింపులేదు. విద్యార్థుల గురించి పట్టింపులేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ వస్తలేదు. దీనికి కారణాలు ఏంటీ? ఇవన్నీ కేసీఆర్ ప్రభుత్వ స్కీమ్‌లు. వారు చెప్పిన ఆరు గ్యారంటీల్లో ఏదైనా అమలైందా? మహిళలకు రూ.2500 వచ్చినయా? జగిత్యాలలో వచ్చినయటకదా? ఇవాళ రాహుల్ గాంధీ నిర్మల్ మీటింగ్‌లో చెప్పిండు. మహిళలకు రూ.2500 అకౌంట్లలో వేస్తున్నమని రాహుల్ చెప్పిండు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిండు. కేసీఆర్ రూ.లక్ష మాఫీ చేసిండు.. మీరంతా పరుగెత్తండి.. రూ.2లక్షల రుణం తెచ్చుకోండి.. డిసెంబర్ 9న మాఫీ చేస్తా అన్నడు. రూ.2లక్షల రుణమాఫీ అయ్యిందా? కాలేదా? అని ప్రశ్నించగా కాలేదని జనం నినదించారు.

### ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి ఉన్నదా?

'తెలంగాణలో ఎక్కడా అడిగినా ఇదే మాట చెబుతున్నరు. కానీ, ముఖ్యమంత్రి ఏం చెబుతున్నడు. ఇవాళ ఏ ఊరికిపోతే ఆ ఊరి దేవుడిపై ఒట్టుపెట్టుకొని.. బాసర అమ్మవారి మీద ఒట్టు.. యాదగిరి నర్సన్నపై ఒట్టు.. ఎక్కడికిపోతే అక్కడ ఒట్టు పొడుతున్నడు. నమ్మవచ్చునా ఈ ముఖ్యమంత్రిని ? నమ్మే పరిస్థితి ఉందా? అరచేతిలో వైకుంఠం చూపెట్టి.. అడ్డగోలు హామీలు ఇచ్చి.. ఇష్టంవచ్చిన పద్దతిలో నోటికి వచ్చిన వాగ్దానాలు చేసి కాంగ్రెస్ ఈ రోజు ప్రజలను మోసం చేసింది. మీ అందరికీ తెలుసు. ఎవరి సంక్షేమం చూడడం లేదు' లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం

## పోపా ఆధ్వర్యంలో నిర్వహణ

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా)రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో ఈరోజు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నం చందర్ మాట్లాడుతు అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు నెల రోజుల శిక్షణ కోసం ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను పోపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు వివరించి నారు. 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు బోధిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 125 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు వివరించారు. 10 మంది ఇంగ్లీష్ విషయ నిపుణులచే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లీష్ బాషా పట్ల విద్యార్థుల్లో ఉన్న వ్యాకులత తొలగించడం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోపా సభ్యులు గాజుల ప్రతాప్ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. పోపా అత్యుత్తమ ఉపాధ్యాయులచే విద్య భోధన చేస్తున్నదని తెలిపారు. ఏటువంటి విషయాన్నైనా నేరుగా అడిగి తమ సందేహాలను తీర్చుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి దూస రఘుపతి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడం కోసం ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మోతిలాల్, పోపా సభ్యులు గాజుల ప్రతాప్, దూస రఘుపతి, మచ్చ ఆనందం వాసాల హరి ప్రసాద్, బైరి రవీందర్, కొక్కుల శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, ఆంకారపు జ్ఞానోభ,ఆడేపు వేణు, శ్రీపతి భూమేష్,ఇంగ్లీష్ విషయ నిపుణులు బూర శ్రీనివాస్, గెంట్యాల భూమేశ్ , చేరాల తిరుపతి, లకుడం సదానందం, జయరాం, చేరాల ప్రభాకర్, యం.వెంకటేశం, యం. మహేష్, దత్తు, ధ్యావనపెల్లి పరమేశ్వర్, ఉషకోయల మనోహర్, గుండెల్లి రవీందర్, కనుకుంట్ల మధు, గడ్డం సత్యం, ఎలాగొండ ఆంజనేయులు, బండారి శ్రీనివాస్, బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# 'గల్ఫ్ కార్మిక ద్రోహి.. గప్పాల అరవింద్'

## పేరిట కాంగ్రెస్ చార్జిషీట్

- గల్ఫ్ భరోసా ఆత్మీయ సమ్మేళనం
- ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఈరవత్తిని అనిల్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
- బీజేపీ అరవింద్ పై గల్ఫ్ ఖల్లివెల్లి చార్జిషీట్...
- నాలుగు ప్రశ్నలు సంధించిన 'గల్ఫ్ కాంగ్రెస్'



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గజం హోటల్లో శనివారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులు సివిఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాస రావు అధ్యక్షతన నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ గల్ఫ్ భరోసా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 2019లో మాయ మాటలతో గల్ఫ్ కార్మికుల ఓట్లు కొల్లగొట్టి నిజామాబాద్ ఎంపీగా గెలిచిన అరవింద్ గల్ఫ్ కార్మికులను మోసం చేశాడని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. (గల్ఫ్ కార్మిక ద్రోహి... గప్పాల అరవింద్' పేరిట టీపీసీసీ ఎన్నారై సెల్ గల్ఫ్ కాంగ్రెస్ విభాగం శనివారం కోరుట్లలో ఒక చార్జిషీట్ ను విడుదల చేశారు. ఈ చార్జిషీట్‌ను కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, మాజీ ఎమ్మెల్యే ఈరవత్తిని అనిల్ ఇతర నాయకులతో కలిసి అరవింద్ పై గల్ఫ్ ఖల్లివెల్లి చార్జిషీట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఈరబత్తిని అనిల్ మాట్లాడుతూ గల్ఫ్ బాధితుల కష్టాలు వారణాసితమని 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని గల్ఫ్ బాధితుల కష్టాలను కెసిఆర్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వాలు లేని వారి కోసమే ఉన్నాయని, లేనివారికి సహాయం చేయాలని కోరారు.

ఎంపీగా ఉన్న అరవింద్ పార్లమెంటు నియోజకవర్గంలోని గల్ఫ్ బాధితుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదన్నారుజ ప్రజా సమస్యలను కూడా పట్టించుకోలేదని అలాంటి అరవింద్‌ను ప్రజలు ఆదరించారు. గల్ఫ్ బాధితుల కోసం ఒక్క సహాయం చేయడం అరవింద్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గల్ఫ్ వెళ్లిన సమయంలో ఒక్క గల్ఫ్ కార్మికున్ని కూడా కలవని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. సౌదీలో మృతి చెందిన వ్యక్తి మృతదేహం ఇంటికి రావాలంటే సుమారు 30 రోజులు పట్టింది కరోనా సమయంలో స్వదేశానికి తిరిగి వచ్చిన వాళ్ళ నుండి క్వారంటైన్ పేరుతో అధిక డబ్బులు దండుకున్నారన్నారు. పేదల కోసమే ప్రభుత్వాలు పని చేయాలి కానీ ఉన్నవారి కోసం కాదని అన్నారు. సోషల్ మీడియా ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం సరికాదన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింల రాజ్యం వస్తుందనటం ఏంటనీ ప్రశ్నించారు. పెండింగ్లో ఉన్న 30 లక్షల ఉద్యోగాలను ఇప్పటివరకు బిజెపి ప్రభుత్వం భర్తీ చేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నారన్నారు. రిజర్వేషన్లను తొలగించాలని బిజెపి చూస్తుందని కులగరణ చేయాలని కాంగ్రెస్ చూస్తుంటే బిజెపి అడ్డు తగులుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. బీసీలకు వ్యతిరేకి ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. బిజెపి హయాంలో పేదోడికి న్యాయం లేదన్నారు. జైల్లో పడ్డ గల్ఫ్ కార్మికులకు న్యాయ సలహాలు అందించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. పేదలకు న్యాయం చేసే వ్యక్తి జీవన్ రెడ్డి అని అలాంటి వ్యక్తిని మనం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకుందామన్నారు. మత వ్యామోహంలో పడితే దేశం సర్వనాశనం అవుతుంది మత వ్యామోహం లేకుండా ఉండాలని కోరారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి జీవన్ రెడ్డి అని అలాంటి వ్యక్తిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎన్నికలు ముగిసిన తర్వాత గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు అందిస్తామన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా గల్ఫ్ కార్మికుల వలస 20 వేలకు పైగా కోరుట్ల నియోజకవర్గంలో నుండి ఉన్నారని వారి అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. గల్ఫ్ కార్మికుల సమక్షంలో ఎంపీ ధర్మపురి అరవింద్ పై ఆరోపణలు చేస్తూ చార్జిషీట్ పేరుతో పోస్టర్ను ఆవిష్కరించారు.

ప్రవాసి భారతీయ బీమా యోజనలో సహజ మరణాన్ని చేర్చకుండా గల్ఫ్ కార్మికుల బతుకులతో బీజేపీ ప్రభుత్వం అడుకుంటే అరవింద్ కేంద్ర ప్రభుత్వంతో చర్చించకుండా తప్పించుకుంటూ తిరిగిన 'గల్ఫ్ ద్రోహి' అని అన్నారు. హైదరాబాద్ లో సౌదీ అరేబియా కువైట్ దేశాల కాన్సులేట్ ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ కూడా రాయటం చేతకాని అజ్ఞాని అరవింద్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సివిఆర్ ఫౌండేషన్ అధినేత చేన్నమనేని శ్రీనివాస్ రావు, గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్, జంగిడి మధు, గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నంగి దేవేందర్ రెడ్డి, మంద భీంరెడ్డి, జువ్వాడి కృష్ణారావు, ఆకుల లింగారెడ్డి, కొంతం రాజం, గడ్డం వెంకటేష్ గౌడ్, పెరుమాండ్ల సత్యనారాయణ, ఏలేటి మహిపాల్ పాల్గొన్నారు.

### జీవన్‌రెడ్డిని గెలిపించాలి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల మండలం ఆయిలాపూర్ , యూసుఫ్ నగర్ గ్రామాలలోని ఉపాధిహామీ కూలీలను కలిసి , కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టి నాయకులు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కాంగ్రెస్ నాయకులు చెన్నమేనేని శ్రీనివాస్ రావు, బి.సి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బోయనేపల్లి సత్యం రావు, రాజేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యం, ఎంపీటీసీ గుగ్గిళ్ల సురేష్ ప్రియాంక గౌడ్, నాగునూరు గంగాధర్ గౌడ్ , ఐలాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క సుధీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పన్నల అంజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సాయిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గమ్యం అసోసియేషన్ ఆధ్వర్యంలో

# అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభం

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో ఆదివారం నాడు గమ్యం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గమ్యం అసోసియేషన్ చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎండలు తీవ్రత ఉండడంతో ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా భాగం తీర్చడానికి చందాపూర్ చౌరస్తా వద్ద అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గమ్యం అసోసియేషన్ తరపున ఇదే కాకుండా ఎన్నో అనాధ పిల్లలకు మధ్యతరగతి వాసులకు ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షు లు రాజేందర్, శ్రీశైలం, శ్రీకాంత్, గోపాల్ రెడ్డి, ప్ర మోద్, మల్లేశం, గమ్యం అ సోసియేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, నవీన్, సాయి గౌడ్, భిక్షపతి, శివ పాల్గొన్నారు.



---

### పేద విద్యార్థినుల డిగ్రీ విద్యకు

## 'ప్రదీప్తి ఫౌండేషన్'

# చేయూత

## 'ప్రతిభా దీప్తి' పేరిట

## రూ. 10 వేల స్కాలర్ షిప్

### దరఖాస్తుకు చివరి తేదీ మే 20

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** ప్రతిభావంతులైన ఆడపిల్లలు ఉన్నత విద్యకు దూరం కాకుండా పై చదువులు చదివేందుకు 'ప్రదీప్తి ఫౌండేషన్' చేయూత నిస్తోంది. అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆడపిల్లలు డిగ్రీ చదువులు కొనసాగించేందుకు 'ప్రదీప్తి ఫౌండేషన్' తన వంతు సహకారం అందించేందుకు నిర్ణయించింది. ఇంటర్మీడియట్ పూర్తి చేసి, డిగ్రీ చేయాలనుకునే ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందిస్తోంది. డిగ్రీ కోర్సులో మొత్తం ఆరు సెమిస్టర్ల పరీక్ష ఫీజులు మరియు యుడీఎఫ్ లను ఈ స్కాలర్షిప్ ద్వారా చెల్లించడం జరుగుతుంది. ఇందుకోసం స్కాలర్ షిప్ రూపంలో రూ.10వేల రూపాయలు అందజేస్తారు. అర్హులైన విద్యార్థులు మే 20 లోపు దరఖాస్తు చేసుకోవాలి.

**ఇవీ అర్హతలు..**

జిల్లాకు చెందిన వారై ఉండి, కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ పాస్ అయి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ. 3లక్షలకు మించరాదు.
ఏయే డాక్యుమెంట్లు కావాలంటే...ఇంటర్మీడియట్ పాస్ అయినట్లు ధృవీకరించే పత్రం, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో

**దరఖాస్తు ఎలా చేసుకోవాలి..**

ఆన్ లైన్ లో నిర్దేశిత గూగుల్ ఫారమ్ లో తమ వివరాలను పొందుపరచాలి.

**ఎంపిక ఎలా చేస్తారంటే..**

విద్యార్థిని అకడమిక్ మెరిట్, ఆర్థిక పరిస్థితి ఆధారంగా ఎంపిక చేస్తారు. అందిన దరఖాస్తులను షార్ట్లిస్ట్ చే స్తారు. డాక్యుమెంట్ వెరిఫికేషన్, పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారి బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా స్కాలర్షిప్ మొత్తాన్ని జమ చేయడం జరుగుతుంది. ఇది వన్ టైం స్కాలర్షిప్ మాత్రమే.

**సందేహాలుంటే...**

ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు 98855 35991లో సంప్రదించవచ్చు.





## యువకుడి బలవన్మరణం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మం డలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆ కుల లవన్ కుమార్ గుప్తా ( 30 ) అనే యువకుడు జీవితం పై విరక్తి చెంది జక్కుల చెరువులో పడి బ లవన్మరణానికి పాల్పడ్డాడు. అల్మాస్పూర్ గ్రామాని కి చెందిన ఆకుల , విజయ కుటుంబం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో స్థిరపడ్డాడు. ఆమె పెద్ద కు మారుడు మణికంఠ బొప్పాపూర్ గ్రామంలో వ్యా పారం చేస్తుంటాడు , చిన్న కుమారుడు ఆకుల ల వణ్‌కుమార్ హైదరాబాద్ లో ఉన్నత చదువులు చదువుకుంటున్నాడని గ్రామస్తులు తెలిపారు. హైదరాబాద్ నుంచి శనివారం బొప్పాపూర్ వ చ్చిన లవణ్ కుమార్ ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై జక్కుల చెరువు సమీపంలోకి వెళ్ళి చెరువు ఒడ్డున. ద్విచక్ర వాహనం పెట్టి జీవితం పై విరక్తి చెంది జక్కుల చెరువు లో పడి బలవన్మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధుమిత్రులు జక్కుల చెరువు వద్ద కు వెళ్లి చెరువు లో గాలించగా లవణ్ కుమార్ మృతదేహం లభించింది. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మోడీ సభ విజయవంతం చేయాలి

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** మండల కేంద్రంలో సాయికృష్ణ ఫంక్షన్ హాల్లో బిజెపి మండల అధ్య క్షులు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివా రం బిజెపి మోర్చాలా అధ్యక్షులు నాయకుల బూత్ అధ్యక్షులు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశా రు. ఈనెల 8న బుధవారం వేములవాడలో మోడీ భారీ బహిరంగ సభ ఉన్నందున ప్రజలు నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని సభను విజయవంతం చేయాలని కోరారు.



## బీఆర్ఎస్‌లోకి మాజీ సర్పంచ్

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** మండలం కిష్టారావు పల్లి (ముస్కుపల్లి) తాజా మాజీ సర్పంచ్ ముస్కు మల్లయ్య తిరిగి మళ్లీ సొంతకూటికి చేరుకున్నారు. ఇటీవల బీజేపీ పార్టీలో చేరగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే,తన్నీరు హరీష్ రావు సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ప్రవీణ్, చీర్లవంచ మాజీ సర్పంచ్ రవీందర్, నాగరాజు యాదవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ మోడీ, ఇక్కడ ఈటల గెలుపు ఖాయం

## మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి భరత సింహారెడ్డి



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్ రెడ్డి నగర్ ఫేస్–1/ ఫేస్–2, ఎం.ఎన్ రెడ్డి నగర్ ఈస్ట్,వెస్ట్, వేంకన్న హిల్స్ ఫేస్ –1/ఫేస్ –2 లలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు చెరుకుపల్లి భరత సింహారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కాలనీవాసులను కోరారు. మూడోసారి కూడా నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రి చేయాలని పిలుపునిచ్చారు.



## వెలిశాల రోడ్ షో విజయవంతం చేయాలి

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండులో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్‌రావుతో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించ తలపెట్టిన రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ ఈ రోడ్ షో కార్యక్రమానికి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆదర్శ్ శ్రీనివాస్ సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కు ఎన్నికల జిల్లా కన్వీనర్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొనే ఈ రోడ్ షో కార్యక్రమానికి జనాన్ని పెద్ద ఎత్తున తరలించాలని వారు కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయి , మర్రి శ్రీనివాస్ రెడ్డి, వంగ గిరిధర్ రెడ్డి , కొండాపురం శ్రీనివాస్ రెడ్డి , పందిళ్ళ లింగం గౌడు , మాజీ తాజా సర్పంచ్ నేవూ వెంకట్రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుండాడి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భానోతు రాజు నాయక్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు వివిధ హోదాలలో పనిచేసే కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సంత్‌గోరాకుంబార్ మహారాజ్ వార్షికోత్సవం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలో సంత్ గోరా కుంబార్ మహారాజ్ వార్షికోత్సవం పురస్కరించుకొని "శ్రీ విఠల్ రుక్మిణి" మందిరంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖండ హరినామ సప్తహ కార్యక్రమంలో భాగంగా "శ్రీ విఠల్ రుక్మిణి" పల్లకీ సేవ, సంత్ గోరా కుంబార్ మహారాజ్ చిత్రపటాన్ని భజన కార్యక్రమాలతో దిండిగా ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ప్రతీ యేట ఈ కార్యక్రమాని జరుపుకుంటామని కుమ్మరి సంఘ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు నడిపి సాయిలు, సంఘ సభ్యులు సాయిరాం, సాయిలు(మున్ని), విఠల్, పర్వయ్య, హోన్మండ్లు, అశోక్, లక్ష్మణ్, రవి, బైరపూర్ కమప్ప మహారాజ్, దొండిబా మహారాజ్, రామేశ్వర మహారాజ్, గాండ్ల సాయిబాబా, గాండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అజ్జును సన్మానించిన జెడ్పీటీసీ

**తెలంగాణ ప్రభు (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పిటిసి కార్యాలయంలో ఎల్లారెడ్డిపేట మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అజీముద్దీన్ ను జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు ఆదివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఫోటో, వీడియో గ్రాఫర్స్ కు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని జడ్పిటిసి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి రేణుక, ఫాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణ హరి, ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఎనగందుల నరసింహులు, పిల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## పోతంగల్ జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 17 సంవత్సరాల తరువాత ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ఏ వృత్తిలో స్థిరపడ్డారు పిల్లలు ఏ చదువులు చదువుతున్నారని వారి కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకుని ఆత్మీయంగా పలకరింపులు చేస్తూ ఆనందంగా గడిపారు. స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అధులు గుర్తురాకుండా ఆనంద ఉత్సవాల్లో మునిగిపోయారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి అధ్యాపకులు నరేష్, వెంకటేశ్వర్, దుర్గ, లలిత, ఆనంద్ లకు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు కవిత, ఆలెక్య, శ్వేత, బాలాజీ, దత్తు, గంగాధర్, భాస్కర్, శివ కృష్ణ, రాజు, జాఫర్, దత్తు తదితరులు ఉన్నారు.

